శాంతి స్థాపనలో యోగా కీలకం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ప్రపంచ వ్యాప్తంగా సంక్షోభ పరిస్థితులు ఏర్పడ్డాయని, వాటిని నివారించి శాంతిని స్థాపించడానికి యోగా కీలక పాత్ర పోషిస్తుందని ఆచార్య అంభా సింగ్ అన్నారు. 'శాంతి - భిన్న సంస్కృతులు, సంప్రదాయాలు' అనే అంశంపై డా.బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో రెండో రోజు గురువారం ఆమె ప్రసంగించారు. శ్రీవెంకటేశ్వర వర్సిటీ ఫిలాసఫీ మాజీ విభాగాధిపతి ఆచార్య బి.సాంబశివ ప్రసాద్.. శాంతికి సంబంధించి ఎదురవుతున్న సమస్యలపై డా.సచ్చిదానంద మూర్తి అభిప్రాయాలను విశ్లేషించారు. అలహాబాద్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొ. కె.భీమకుమార్.. విభిన్న సంస్కృతుల్లో శాంతి స్థాపనకు బుద్ధుని బోధనలు ఎలా ఉపయోగపడతాయో వివరించారు. 20 మంది పరిశోధకులు తమ పత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఏయూ వీసీ కె.ఆర్.రజని, రిజిస్ట్రార్ అడ్డయ్య, సదస్సు కన్వీనర్లు సంతోష్ రంగనాథ్, సంతోషి పావని, పలు కళాశాలల ప్రిన్సిపల్స్ అనురాధ, స్వప్నవాహిని, రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఏయూ వీసీ రజనితో వివిధ వర్సిటీల ఆచార్యులు

పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ (CO-SAM),
ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్,
8వ అంతస్తు, డి. నెం. 9-1-45/2/9/1, వివిప్ రోడ్డు,
CBM కాంపౌండ్, విశాఖపట్నం-530003, (ఆం.ప్ర). ఇ-మెయిల్ : covizagsam@pnb.bank.in

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **ఋణగ్రహీత** : M/s **శ్రీ వెంకట సూర్య ఫ్యాషన్స్, శ్రీమతి. సింహాద్రి పద్మావతి (ప్రొప్రయిట్రిక్స్) & శ్రీ సింహాద్రి రోహిత్ కుమార్ (హామీదారు)** వారిని నోటీసులో ఉదహరించబడిన **తేది.30.06.2026** నాటికి బకాయి క్యాష్ క్రెడిట్ లోన్ **అకౌంట్ నెం.13521087000000252** క్రింద **రూ.40,77,026.76 (అక్షరాల నలభై లక్షల డెబ్బై ఏడు వేల ఇరవై ఆరు రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే)** (ప్రిన్సిపల్ + వడ్డీ) మరియు **తేది. 01.07.2026** నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులతో కలుపుకొని మొత్తమును నోటీసు తేది/నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.30.06.2026న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది (తేది.28.06.2026న** NPA **గా వర్గీకరించబడినది).**

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **19.09.2026వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

సబ్ సెక్షన్ (8), సెక్షన్ 13 చట్ట ప్రకారము ఋణగ్రహీత లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి/ఆస్తుల విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారికి చెల్లించవలసిన బకాయి **తేది.30.06.2026 నాటికి రూ.40,77,026.76 (అక్షరాల నలభై లక్షల డెబ్బై ఏడు వేల ఇరవై ఆరు రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) తేది.01.07.2026** నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, కాస్ట్స్ మరియు ఖర్చులతో కలుపుకొని మొత్తమునకు లోబడివుంటాయి.

తనఖాపెట్టిన ఆస్తి వివరములు:

శ్రీకాకుళం-532001, ఫజులబేగ్‌పేట, రావిచెట్టు జంక్షన్ నుండి తోట వీధికి వెళ్లే రోడ్డుకి ఉత్తరం వైపున, సర్వే నెం.125/1 (భాగం) మరియు డోర్ నెం.16-2-147/1 నందు విస్తీర్ణం 152 చ॥గ॥లు లేదా 127.68 చ॥మీ॥లులోని రెసిడెన్షియల్ స్థలం మరియు దానిపై నిర్మించిన G+2 రెసిడెన్షియల్ ఇల్లు శ్రీమతి సింహాద్రి పద్మ (సింహాద్రి పద్మావతి) గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** కిల్లంశెట్టి గణపతి గారి ఇల్లు, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** రావుల కృష్ణ గారి ఇంటి దారి, **ఉత్తరం:** మూపూరి చిట్టిబాబు మరియు ఇతరులచే విక్రయించబడిన ఇతరుల స్థలం.

తేది : 19.09.2026
ప్రదేశం : శ్రీకాకుళం

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

రాష్ట్రంలో విధ్వంసం సృష్టించాలని వైకాపా చూస్తోంది

కలెక్టరేట్(శ్రీకాకుళం)న్యూస్‌టుడే: ఉపాధ్యాయులపై దాడికి పాల్పడిన సూత్రధారులు, పాత్రదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లను ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్ కోరారు. జిల్లా తెదేపా కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించాలని వైకాపా.. గంజాయి, స్మగ్లర్లు, రౌడీ షీటర్లకు శిక్షణ ఇస్తోందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ డీఎస్సీపై నిరాధార ఆరోపణలను చేస్తున్నారన్నారు. శాప్ కార్యాలయం ముందు క్రీడా కోటాలో ఎంపికైన ఉపాధ్యాయులు వెళితే వారిపై దాడి చేశారన్నారు. వైకాపాను రద్దు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ధ్రువపత్రాలతో క్రీడా కోటాలో ఎంపికైన సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ భార్య లక్ష్మీదేవిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. నేషనల్ పోటీల్లో పాల్గొన్న ఆమెకు జాతీయ అసోసియేషన్ ధ్రువీకరణ పత్రం ఇచ్చిందని, తాను ఫారం 2 అందజేసినట్లు చెప్పారు. ఆమె టెట్‌లోనూ అర్హత సాధించారన్నారు. విలేకరుల సమావేశంలో తెదేపా అధికార ప్రతినిధి, ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ పీఎంజే బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్, పక్కన పార్టీ నాయకులు

విపత్తు సమయంలో తోడుగా నిలుస్తాం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: విపత్తుల సమయాల్లో నిరాశ్రయులకు న్యాయసేవాధికార సంస్థ తోడుగా నిలుస్తుందని డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.హరిబాబు తెలిపారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధి పాత్రునివలస పాఠశాల భవనంలో ఆశ్రయం పొందుతున్న వారిని గురువారం కలిసి మాట్లాడారు. పునరావాస కేంద్రంలోని వృద్ధులు, చిన్నారులు, మహిళల ఆధార్, రేషన్ కార్డు వివరాలు సేకరించారు. ప్రకృతి విపత్తుల్లో ప్రభుత్వం అండగా నిలుస్తుందని సహాయం అందని వారు ఎవరైనా.. జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మీ ఉద్యోగి ఇంట్లో బంగారం చోరీ

కంచిలి, న్యూస్‌టుడే: కంచిలి మండలం జలంత్రకోటలో ఆర్మీ ఉద్యోగి ఇంట్లో బుధవారం రాత్రి చోరీ జరిగింది. పోలీసుల వివరాల మేరకు బడ్డి దీపిక భర్త కామరాజ్ జమ్మూకశ్మీర్‌లో ఎస్ఎస్‌బీలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వారి సొంత గ్రామం చొట్రాయిపురం. పిల్లల చదువుల కోసం జలంత్రకోట ప్రధాన రహదారిపై నివాసం ఉంటున్నారు. ఈనెల 23న చొట్రాయిపురంలో వినాయక నిమజ్జనోత్సవాలు జరుగుతుండటంతో దీపిక పిల్లలతో కలిసి వెళ్లారు. గురువారం ఉదయం ఇంటికొచ్చే సరికి తలుపులు పగులగొట్టి ఉన్నాయి. బీరువాలో ఉంచిన సుమారు 2.750 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై పారినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు. సోంపేట సీఐ మంగరాజ్ విచారణలో పాల్గొన్నారు.

ధర పలకట్లే.. కొబ్బరి రైతుల నిరాశ
వ్యాపారం సాగట్లే

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్దానం కొబ్బరికి ప్రసిద్ధి.. ఇక్కడి కాయలకు ఎంతో పేరు ఉంది. ప్రస్తుతం విక్రయాలు లేక మార్కెట్ కళ తప్పింది. దీంతో విజయదశమి పైనే కొబ్బరి రైతులు, వర్తకులు ఆశలు పెట్టుకున్నారు. సాధారణంగా పండగలకు కొబ్బరి ధరలు పెరుగుతాయి. వినాయక చవితి వచ్చినా.. ఈ ఏడాది పరిస్థితి భిన్నంగా ఉంది. గత నెల 1000 కాయలు ధర రూ. 28 వేలు నుంచి రూ. 30 వేలు ఉండగా, ప్రస్తుతం రూ. 25 వేల నుంచి రూ. 26 వేలు పలకడంతో రైతులు, వర్తకులు నిరాశ చెందుతున్నారు.

వరకలో ఓ వర్తకుడు తోటలో నిల్వ ఉంచిన కొబ్బరి కాయలు

విజయదశమి దగ్గరకు రాగానే పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, బిహార్ తదితర రాష్ట్రాల నుంచి వర్తకులు ముందుగానే కొబ్బరికాయలు ఆర్డర్లు పెట్టేవారు. ఈ సారి ఆ పరిస్థితి కనిపించడం లేదు. గతేడాది డొక్కతో, మరికొంత మంది డొక్క లేకుండా కొబ్బరి కాయలను కొనుగోలు చేశారని.. ప్రస్తుతం ఎగుమతులకు ఆర్డర్లు రావడం లేదని కవిటి మండలానికి చెందిన వర్తకుడు దుదిష్టి బిశోయ్ తెలిపారు.

❖ కవిటి, కంచిలి మండలాల నుంచి రోజుకు కనీసం 8 వరకు లారీలపై ఎగుమతులు జరిగేవి. ప్రస్తుతం ఒకటి, రెండు మాత్రమే వెళ్తున్నాయి.

తగ్గిన దిగుబడులు

ఉద్దానంలోని 7 మండలాల్లో 35 వేల ఎకరాల్లో కొబ్బరి పంట సాగుచేస్తున్నారు. ఇక్కడ దిగుబడి వచ్చే కాయలకు నాణ్యత, పరిమాణం మెరుగ్గా ఉండేది. అయితే తుపాన్లు, తెగుళ్ల తాకిడి తదితర సమస్యలతో కాయల పరిమాణంలో మార్పు వచ్చింది. ఎకరా కొబ్బరి తోటలో గతంలో 500 కాయలు దిగుబడి వస్తే ప్రస్తుతం 200 కాయలు రావడం గగనమవుతోంది. దీనికి తోడు ధరలు తగ్గడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కొబ్బరిలో ఆశించిన తెగుళ్లు, చీడపీడలపై రైతులు సామూహికంగా నివారణ చర్యలు చేపడితే తెగుళ్లు తొలగి, నాణ్యమైన కాయలతో పాటు కొబ్బరి దిగుబడులు పెరుగుతాయని ఉద్యానశాఖ అధికారిణి మాధవీలత తెలిపారు. రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

విశ్రాంత హెచ్‌డబ్ల్యూవోకు పింఛనులో కోత

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: టెక్కలిలో సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతిగృహ సంక్షేమాధికారిగా పనిచేసిన బి.సంజీవికు ప్రభుత్వం ఇస్తున్న పింఛనులో ఏడాది పాటు 5 శాతం కోతను విధిస్తూ ఆ శాఖ కార్యదర్శి ముదావత్ ఎం.నాయక్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 2021లో ఏసీబీ నిర్వహించిన తనిఖీల్లో వసతిగృహంలో లేని విద్యార్థి పేరు మీద రూ. 7183లు అక్రమంగా ప్రభుత్వ ఖాతా నుంచి ఉపసంహరించుకున్నారనే ఆరోపణలపై అప్పట్లో కేసు నమోదు చేశారు. వాస్తవమని తేలడంతో పింఛనులో కోత వేశారు.

కేంద్రం మొండి వైఖరిని తీవ్రంగా పరిగణిస్తున్నాం

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: ఒప్పందం ప్రకారం బ్యాంకులకు వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు చేస్తామని ఇచ్చిన హామీ తుంగలో తొక్కడమే కాకుండా, తమ సమ్మె పట్ల మొండి వైఖరి ప్రదర్శించడాన్ని తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని బ్యాంకు సంఘాల ఉమ్మడి ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ కేసీహెచ్. వెంకటరమణ స్పష్టం చేశారు. ఈ మేరకు యూఎఫ్‌బీయూ పిలుపు మేరకు జాతీయ స్థాయి ఆందోళనలో భాగంగా గురువారం సాయంత్రం నగరంలోని ఎస్‌బీఐ ప్రధాన శాఖ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కాని పక్షంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో సమ్మెతో పాటు అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు వెనకాడబోమని ఆయన వెల్లడించారు. ఏబీబీవోసీ నాయకులు పి.కృష్ణ కిశోర్ మాట్లాడుతూ పని ఆధారిత ప్రోత్సాహన్ని బ్యాంకుల్లో సమానంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో వివిధ సంఘాల నాయకులు ఎం.శ్రీనివాసరావు, నాయుడు తదితరులు మాట్లాడారు.

ఆందోళన చేస్తున్న బ్యాంకుల ఉద్యోగులు, అధికారులు

ఊరు దాటాలంటే.. నిచ్చెన ఎక్కాల్సిందే

సోంపేట మండలం ఎకువూరు ఉప్పుటేరుపై వంతెన నిర్మాణంలో భాగంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక కంకరరోడ్డు భారీ వర్షాలకు కొట్టుకుపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి నిచ్చెన వేసి అసంపూర్తి వంతెన పైకెక్కి, అక్కడ నుంచి ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తోంది. ఉప్పలాం పంచాయతీ 5 గ్రామాలకు ఇదే దారి. మరో 20 గ్రామాల ప్రజలు ఈమార్గంలోనే రాకపోకలు చేస్తారు. వంతెన పనులు పూర్తిచేయాలని వారంతా కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సోంపేట



సాంకేతికతలో పట్టు సాధించడం తప్పనిసరి

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: నేరాలకు పాల్పడేందుకు కొత్తదారులను వెతుకుతున్నారని.. పోలీసులు ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించినప్పుడే నేరస్థులు ఆట కట్టించగలమని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సూచించారు. తండ్యాంవలస సమీపంలోని పోలీసు శిక్షణ కేంద్రాన్ని గురువారం సందర్శించి, శిక్షణ తీసుకుంటున్న కానిస్టేబుళ్లతో మాట్లాడారు. శ్రీకాకుళం శిక్షణ బృందం మెరుగైన ప్రతిభ చూపాలన్నారు. ప్రజల్లో పోలీసుపై నమ్మకం కలిగేలా పనిచేయాలన్నారు. సైబర్ నేరాల్లో కొత్త మోసాలు అనేకంగా జరుగుతున్నాయని, వాటి గురించి తెలుసుకోవడంతో పాటు ఎదుర్కొనే సవాళ్లను తెలుసుకోవాలన్నారు. క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. కంప్యూటర్, డ్రోన్ పరిజ్ఞానం కలిగి ఉంటే మంచిదన్నారు. అభ్యర్థులకు బోధిస్తున్న సీసీటీఎన్ఎస్, పోలీసింగ్‌లో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, స్పెషల్‌బ్రాంచి ఇన్‌స్పెక్టరు ఇమాన్యుయేల్ రాజు, ట్రైనింగ్ సెంటరు అధికారులు హాజరయ్యారు.

శిక్షణ తరగతులను పరిశీలిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

సహాయక చర్యల్లో పాల్గొనండి

సాధారణ పరిస్థితులు వచ్చేంత వరకు పోలీసులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ.. సహాయక చర్యల్లో పాల్గొనాలని ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఆదేశించారు. గురువారం క్షేత్రస్థాయి అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. అనేక చోట్ల చెట్లు, విద్యుత్తు స్తంభాలు విరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడిందన్నారు. గార-కళింగపట్నం రహదారిపై చెట్ల తొలగింపు, ఇతర సహాయక చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

నీట్ పీజీలో విద్యార్థిని సత్తా

టెక్కలి, న్యూస్‌టుడే: టెక్కలి మండలం పెద్దసాన గ్రామానికి చెందిన **సీపాన రేష్మశ్రీ** నీట్ పీజీ పరీక్షల్లో జాతీయస్థాయిలో సత్తాచాటింది. ఆలిండియా 171వ ర్యాంకు సాధించింది. 2019లో నీట్ యూజీలో సైతం రాష్ట్రస్థాయిలో 300వ ర్యాంకు సాధించి ఆంధ్రా మెడికల్ కళాశాలలో వైద్య విద్య అభ్యసించింది. జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించడంతో పలువురు అభినందించారు.

భగలట్టి నుంచి వరదనీరు విడుదల.. ఇచ్ఛాపురం: ఒడిశాలో నిర్మించిన భగలట్టి జలాశయం నుంచి 1059 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేశారు. జలాశయంలో 106 మీటర్ల వరకు నీరు నిల్వ చేస్తుంటారు. ప్రస్తుతం ఇందులో 103 మీటర్ల వరకు నీరు ఉండటంతో ఒడిశాకు ముప్పు వాటిల్లకుండా నీటిని విడుదల చేశారు.

జడ్పీ ప్రత్యేకాధికారిగా కలెక్టర్

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు పాలక వర్గం పదవీ కాలం గురువారంతో ముగియడంతో జడ్పీ ప్రత్యేకాధికారిగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను ప్రభుత్వం నియమించింది. శనివారం నుంచి ఆయన జడ్పీ ప్రత్యేకాధికారిగా వ్యవహరించనున్నారు. ఆరు నెలల కాలపరిమితి లేదా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగి జడ్పీ పాలక మండలి ఏర్పడిన వరకు ఆయన ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తారు. జడ్పీ పరిధిలోని అధికారిక కార్యకలాపాలను కలెక్టర్ అనుమతితో ఇకపై జరగనున్నాయి.

यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీస్, ఇంటి నెం.8, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, సింహ ద్వారం దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం. ఫోన్ : 08942 - 270919.

వాహనములు యొక్క అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకముగా తెలుపునది ఏమనగా, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే సీజ్ చేయబడిన** దిగువ పేర్కొన్న వాహనములకు ఋణసదుపాయం కల్పించిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారు సదరు మొత్తం రాబట్టుకొనుటకు సదరు వాహనములను 'ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నదో అలాగే" పద్ధతిలో **తేది:07-10-2026న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీసు, సింహద్వారం దగ్గర, మెడికవర్ హాస్పిటల్ రోడ్డు, వెంకటాపురం జంక్షన్, శ్రీకాకుళం-532410** వద్ద అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

1 డిస్ట్రిక్ట్ కలెక్టరేట్ శ్రీకాకుళం బ్రాంచ్ , ఫోన్ : 9137114271

ఋణగ్రహీతలు: మెస్సర్స్ ఫార్చ్యూన్ గ్రానైట్, ప్రొప్రయిటర్: శ్రీ బెండి సత్యం మరియు కొ-అప్లికెంట్ శ్రీమతి చిన్నల వనజాకుమారి, ప్లాటు నెం.182, 4వ లైన్, పి.ఎన్.కాలనీ, శ్రీకాకుళం, శ్రీకాకుళం జిల్లా

2 నరసన్నపేట బ్రాంచ్, శ్రీకాకుళం బ్రాంచ్, ఫోన్ : 8928003801

ఋణగ్రహీత: శ్రీ జోగి ఉపేంద్ర, తండ్రి: జానకిరావు, డి.నెం.1-30, సిద్ధిబెహరా కొత్తూరు, ఎం.కొత్తూరు, జగన్నాధపురం, శ్రీకాకుళం-532430, ఆంధ్రప్రదేశ్-532430

వ.నెం.	వివరణ	వాహన వివరములు-1	వాహన వివరములు-2
1	బ్రాంచ్ పేరు	డిస్ట్రిక్ట్ కలెక్టరేట్ శ్రీకాకుళం బ్రాంచ్	నరసన్నపేట బ్రాంచ్
2	ఋణగ్రహీతపేరు.	మెస్సర్స్ ఫార్చ్యూన్ గ్రానైట్	శ్రీ జోగి ఉపేంద్ర
3	రిజిస్ట్రేషన్ నెంబర్	AP30AE9221	AP40CB5181
4	మోటార్ వెహికల్ మోడల్	BOLERO ZLX MH 2WD 7S BSIV AC PS/2015	XL6 Smart Hybrid Zeta/2023
5	తయారీ నెల & సంవత్సరం	2015	September' 2023
6	రిజిస్ట్రేషన్ తేది	31.10.2015	31.03.2024
7	ఇంజిన్ నెంబర్	GRF4J75882	K15CN7243946
8	ఛాసిస్ నెంబర్	MA1XX2GRKF5J23767	MA3CN72SPJ348985
9	రిజర్వు ధర	రూ.1,00,000/-	రూ.9,20,000/-
10	ధరావత్తు	రూ.10,000/-	రూ.92,000/-
11	బిడ్ పెంపుదల	రూ.1,000/-	రూ.10,000/-

ఇ-వేలం తేది & సమయం: 07-10-2026, మ॥03.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరు తేది: ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

పై వాహనాలు తనిఖీ తేది మరియు సమయం : తేది:06-10-2026 & ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆసక్తి గల కొనుగోలుదారులు, క్రింది జాబితాలో పేర్కొన్న మొత్తానికి (రిజర్వు ధరలో 10% సమానమైన), తిరిగి చెల్లించదగిన/సర్దుబాటు చేయబడిన బ్యాంకర్స్ చెక్ లేదా పే ఆర్డర్‌ను, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరిట, వడ్డీ రహిత ఇఎండిగా సమర్పించవలెను. సదరు బ్యాంకర్స్ చెక్/పే ఆర్డర్ తమ ఆఫర్ లెటర్‌తో పాటు సమర్పించాలి.

విజయవంతమైన బిడ్డర్లు, కొటేషన్ తెరిచిన తేదీ నుండి 10 పని దినాలలోపు లేదా బ్యాంకు పొడిగించబడిన గడువులోపు, తాము కోట్ చేసిన మొత్తాన్ని పూర్తిగా డిపాజిట్ చేయవలసి ఉంటుంది. అలా చేయడంలో విఫలమైన పక్షంలో ఇఎండి జప్తు చేయబడుతుంది మరియు వాహనం(లు)ను తక్షణమే విక్రయించబడును.

వాహనంబు "ఎక్కడ ఉన్నవి, ఏ స్థితిలో ఉన్నవి అదే ప్రాతిపదికన" విక్రయించబడును మరియు బ్యాంకు నిర్ణయించిన రిజర్వ్ ధర కంటే తక్కువకు విక్రయించబడవు. క్రింద సంతకం చేసిన అధికారి, ఎటువంటి కారణం వెల్లడించకుండానే, అందిన అన్ని లేదా ఏదైనా ఆఫర్లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి హక్కును కలిగి ఉంటారు. వేలం విక్రయానికి సంబంధించిన నియమాలు మరియు నిబంధనల కొరకు పైన తెలిపిన మా బ్రాంచ్ చిరునామా నందు సంప్రదించగలరు.

తేది : 24.09.2026
ప్రదేశం : శ్రీకాకుళం

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ (CO-SAM)
డి. నెం. 9-1-45/2/9/1, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్,
8వ అంతస్తు, వివిప్ రోడ్డు, CBM కాంపౌండ్, విశాఖపట్నం-530003,
ఆంధ్రప్రదేశ్. ఇ-మెయిల్ : covizagsam@pnb.bank.in

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 9(1) తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన పట్టికలోని తేదిలో విక్రయించబడునని ప్రజానీకానికి, ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, జమ చేయవలిసిన ధరావత్తు సొమ్ము వివరములు దిగువ పట్టికలోని సంబంధిత ఆస్తుల వద్ద తెలియజేయడమైనది.

బ్రాంచ్ పేరు : శ్రీకాకుళం బ్రాంచ్ (463100)

ఋణగ్రహీత పేరు & చిరునామా: 1) శ్రీ పేర్ల రామ్‌కుమార్ (ఋణగ్రహీత) (463100NC00000621 & 4631009900000060), MVSR ప్లాజా అపార్ట్‌మెంట్, డి.నెం.5-7-19, F-3, రాచకట్ల వీధి, కోఠి వీధి రోడ్, బలగా వార్డు, శ్రీకాకుళం-532 001. 2) శ్రీ పేర్ల వెంకటేష్ (సహ-ఋణగ్రహీత), MVSR ప్లాజా అపార్ట్‌మెంట్, డి.నెం.5-7-19, F-3, రాచకట్ల వీధి, కోఠి వీధి రోడ్, బలగా వార్డు, శ్రీకాకుళం-532 001. 3) శ్రీమతి పేర్ల కనక రత్నం (లేటు) (సహ-ఋణగ్రహీత) చట్టపరమైన వారసులు పి. రామ్ కుమార్ మరియు పి. వెంకటేష్, MVSR ప్లాజా అపార్ట్‌మెంట్, డి.నెం.5-7-19, F-3, రాచకట్ల వీధి, కోఠి వీధి రోడ్, బలగా వార్డు, శ్రీకాకుళం-532 001. **డిమాండ్ నోటీసు తేది : 29.04.2026, మొత్తం బకాయి : తేది.28.04.2026 నాటికి బకాయి రూ.18,14,605.46/- (అక్షరాల పద్దెనిమిది లక్షల పద్నాలుగు వేల ఆరు వందల ఐదు రూపాయల నలభై ఆరు పైసలు) + తేది.29.04.2026** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలతో కలిపి డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏమైనా చెల్లింపులు ఉన్నచో తీసివేసి చెల్లించవలెను. **స్వాధీనత నోటీసు తేది : 16.07.2026, స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మక స్వాధీనం**

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 27.10.2026, మధ్యాహ్నం 3 గం॥ల వరకు
బిడ్ పెంపుదల మొత్తం : రూ. 0.10 లక్ష

ఇ-వేలం తేది & సమయం: 27.10.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
శ్రీ పేర్ల రామ్ కుమార్, పేర్ల వెంకటేష్, శ్రీమతి పేర్ల కనక రత్నం (లేటు) గార్ల పేరున గల ఆస్తి: శ్రీకాకుళం జిల్లా మరియు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా మరియు మున్సిపాలిటీ మరియు మండలం, బలగా వార్డులో, కోఠి వీధి రోడ్డును కలిపే రాచకట్ల వీధి రోడ్డుకు పడమర వైపు, టి ఎస్ నెం.1662 (భాగం) మరియు ఆర్ ఎస్ నెం.1-58 భాగం నందు మొత్తం విస్తీర్ణం 495.96 చ॥గ॥ల స్థలంలోని తూర్పు-పడమర ఉత్తరం వైపున 101 అ॥లు	రూ. 28.10 లక్షలు	రూ 2.81 లక్షలు

అనగా 30.7848 మీటర్లు, తూర్పు-పడమర దక్షిణం వైపున 100 అ॥లు అనగా 30.48 మీటర్లు, ఉత్తరం-దక్షిణం పడమర వైపున 42 అ॥ల 10 అంగుళములు అనగా 13.055 మీటర్లు మరియు ఉత్తరం-దక్షిణం తూర్పు వైపున 46 అ॥లు అనగా 14.0288 మీటర్లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 38.15 చ॥గ॥ల స్థలం నందు MVSR ప్లాజా అపార్ట్‌మెంట్ మూడవ అంతస్తులోని విస్తీర్ణం 838.90 చ॥అ॥లుతో భవనం రెసిడెన్షియల్ యూనిట్ నెం.F-3A డి నెం.5-7-19, అసెస్‌మెంట్ నెం.1085019968 తో కలదు. **స్థలం హద్దులు: తూర్పు:** రాచకట్ల వీధి రోడ్డు, **దక్షిణం:** సుంకర సురేష్ మరియు ఇతరుల స్థలం, **పడమర:** వైశ్యరాజు కాశీవిశ్వేశ్వర రాజు, చంద్రభూషణ రావు మరియు ఇతరుల RCC భవనం, **ఉత్తరం:** ఎమ్. వెంకట రమణ మూర్తి, ఎస్. సుధాకర్ రామలింగేశ్వరస్వామి మరియు ఇతరుల ఆస్తి. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్ మరియు మెట్లు, **దక్షిణం:** 6 అ॥ల 10 అంగుళముల వెడల్పు గల కామన్ ప్రక్క స్థలం, **పడమర:** 7 అ॥ల 6 అంగుళముల వెనుక ఖాళీ స్థలం, **ఉత్తరం:** కామన్ ప్రక్క స్థలం.

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు : (1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును. (2) చెల్లించవలసిన అన్ని చట్టబద్ధమైన బకాయిలు, విద్యుత్ బిల్లులు, ఆస్తి పన్నులు, సహాయక ఛార్జీలు, ఏవైనా ఇతర ఛార్జీలు, అలాగే రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ, పన్నులు మరియు ఆస్తికి సంబంధించిన ఇతర వర్తించే ఛార్జీలను కొనుగోలుదారు భరించవలెను. (3) ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవో అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి. (4) అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధికృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు. (5) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది. 27.10.2026** న ఉదయం 11.00 గం॥ల నుండి సా 4.00 గం॥ల వరకు నిర్వహించబడును. (6) అమ్మకం యొక్క పూర్తి వివరములతో కూడిన నియమ నిబంధనలు మరియు షరతుల కొరకు దయచేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్ సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 18.09.2026
ప్రదేశం : విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

ఒడిసి పడదాం.. అవసరానికి వినియోగిద్దాం

రిజర్వాయర్లకు వంశధార నీరు మళ్లింపు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కారణంగా మూడు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురిశాయి. దీంతో వంశధార నదికి వరద పోటెత్తింది. ప్రస్తుతం 35 వేల క్యూసెక్కుల వరకు ప్రవాహం ఉండటంతో నీటిని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు నిర్ణయించారు. కాట్రగడ వద్ద కాలువ ద్వారా.. 19 టీఎంసీల సామర్థ్యమున్న హిరమండలం రిజర్వాయరులోకి తరలించనున్నారు. ప్రస్తుతం ఇక్కడ కేవలం 2.79 టీఎంసీల నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయి. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో ఉద్దానం ప్రాంతానికి తాగు, ఖరీఫ్ సీజన్‌లో కుడి, ఎడమ కాలువలకు నీరు విడుదల ఆలస్యమైన విషయం తెలిసిందే.

కాలువ ద్వారా రిజర్వాయర్‌కు వెళ్తున్న నీరు

❖ రిజర్వాయరుకు సాగునీరు పంపించాలంటే కాట్రగడ ఫ్లడ్‌ఫ్లో కాలువల ద్వారా 37 కిలోమీటర్లు ప్రయాణించి హిరమండలం రిజర్వాయరులోకి వెళ్తుంది. సింగిడి రిజర్వాయరులో 0.06 టీఎంసీలు, పారాపురం రిజర్వాయరులో 0.4 నీటి నిల్వ సామర్థ్యం ఉంది. ముందుగా వాటిని నింపుతారు.

హిరమండలం రిజర్వాయరులో నిల్వ

ఏడాది	లెవెల్ (మీటర్లు)	నిల్వ (టీఎంసీ)
2023-24	48.60	4.34
2024-25	45.75	2.95
2025-26	47.60	3.82
2026-27	45.30	2.79

❖ గురువారం ఉదయం అందిన సమాచారం ప్రకారం.. 3,000 క్యూసెక్కుల నీరు హిరమండలం రిజర్వాయరుకు వచ్చి చేరుతోంది. కనీసం 5 టీఎంసీల నిల్వ చేస్తే ఈ ఏడాది కనీస అవసరాలు తీరుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

కోలుకుంటున్న సాల్మన్‌రాజ్

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: టెక్కలి సమీపంలో రైలు ప్రమాదంలో గాయపడిన గంగువాడ సాల్మన్‌రాజ్ ప్రస్తుతం కోలుకుంటున్నాడని శ్రీకాకుళం జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లుకలాపు ప్రసన్నకుమార్ తెలిపారు. ప్రమాదంలో మోచేయి విరగడంతో పాటు వెన్నుపూసకు, తలకు స్వల్ప గాయాలయ్యాయని దీంతో పాటు ఊపిరితిత్తుల్లో గాలిచేరిందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం జీజీహెచ్‌లో ఆర్థోపెడిక్ ఆచార్యుడు ఎం.పార్థసారథి, జనరల్ సర్జరీ విభాగం ప్రొ. సూరజ్ పట్నాయక్ పర్యవేక్షణ ఆయన చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. 48 గంటల పర్యవేక్షణ అనంతరం మోచేయికి శస్త్రచికిత్స చేయనున్నట్లు వివరించారు.

జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నసాల్మన్‌రాజ్

26న ప్రాంగణ ఎంపికలు

కలెక్టరేట్(శ్రీకాకుళం): శ్రీకాకుళంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల నోడల్ జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో దక్కన్ సంస్థలో ఉద్యోగాల కోసం ప్రాంగణ ఎంపికలు శనివారం నిర్వహిస్తామని ప్రిన్సిపల్, నోడల్ జేకేసీ అధ్యక్షుడు ఎన్ఎస్ఎన్ స్వామి, సమన్వయకర్త డి.పైడితల్లి గురువారం ప్రకటనలో తెలిపారు. క్యాంపస్ డ్రైవ్‌లో ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్‌లో బీఎస్సీ, ఎంఎస్సీ కెమిస్ట్రీ అర్హత కలిగిన అభ్యర్థులు హాజరుకావాలన్నారు. వివరాలకు 8886611645, 9440425606 సంప్రదించవచ్చన్నారు.

చికెన్ ధరలు

రకం (కిలో రూపాల్లో)	బ్యాగ్‌లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	160	275	295

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU Classifieds

EDUCATION

JOB TRAINING

HR Practical Training: Recruitment process, Onboarding, Payrolls, Labour Laws, PMS, T&D, 100% Practical and Real Time Approach HR Students, Career Shift Contact: 9440631948.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I Laylavath D.O.B 1st July1962, Is Legally Wedded spouse Of Veteran S No 6912980A, Naik, Gunta Jagannadha Rao. I Have change My Name And date of Birth. Name from Laylavath To gunta Leelavathi DOB from 01 July 1962 To 02 August 1961. Residing At village Syamasundarapuram, Post sitapuram, Dist srikakulam, AP-532201.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

PLOT FOR SALE

Gated community RERA approved plots on highway in Chodavaram within 15 minutes from Benz Circle, Vijayawada. Contact: 9966116668

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609